Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 251 31 గురువారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00

## దేశానికి రోల్‌మోడల్‌గా బిసి

# కులగణన!!



మిగతా 2 లో

- కులగణన హామీని నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్
- సోనియాకు ఇచ్చిన హామీ అమలుచేసే యత్నం
- భవిష్యత్ జగనగణనకు ప్రామాణికంగా సర్వే
- గాంధీభవన్‌లో పార్టీ సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్30(తెలంగాణ సమాజం):** ప్రభుత్వం చేపట్టబోతున్న బిసి కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసి కులగణన హామీని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణను ఆదర్శంగా నిలుపుదామని అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు. కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి పార్టీ సమావేశంలో పాల్గొన్న సీఎం.. ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన తెలంగాణను మోడల్‌గా పరిగణనలోకి తీసుకునేలా డాక్యుమెంటును కేంద్రానికి పంపుతామని వివరించారు. కులగణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది ప్రత్యేక అబ్జర్వర్లను నియమించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బాధ్యతగా పనిచేయాలని కష్టానికి తగిన ఫలితం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా పార్టీ క్షమించదని హెచ్చరించారు. నవంబర్ 31లోగా ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ నుంచి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించాల్సి ఉందని స్పష్టం చేశారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదని అది మెగా హెల్త్ చెకప్ లాంటిదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. నవంబర్ 6 నుంచి తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించ నున్నారు. దేశంలో తొలిసారిగా ఇక్కడ కులగణన చేపట్టనున్నారు.



మిగతా 2 లో

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్30 (తెలంగాణ సమాజం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

## ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ విజ్ఞప్తి

### ఏపీలో ఉన్న వనరుల గురించి విశ్లేషణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :** అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేష్ లాస్ వెగాస్‌లో నిర్వహిస్తున్న ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్నారు. వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని వారికి రిక్వెస్ట్ చేశారు.



మిగతా 2 లో





నేడు కార్యాలయానికి సెలవు. పునః దర్శనం శనివారం

తెలంగాణ సమాజం

## ఆ ఏరివేతల వెనుక హోం శాఖ మంత్రి అమిత్ షా

- కెనడా ప్రభుత్వం ఆరోపణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :** కెనడాలో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హోంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది.



మిగతా 2 లో

## మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

ఇళ్ల కూల్చివేతను తప్పకుండా వ్యతిరేకిస్తాం
మల్లన్న సాగర్‌ను మించి మూసీకి పరిహారం
ఇవ్వాలి రేవంత్ పాదయాత్ర చేస్తే మేమూ వస్తాం
కుర్చీకాపాడుకునేందుకే రేవంత్ రెడ్డి తంటాలు
ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వంద సీట్లు ఖాయం
కేసులతో బెదిరింపులకు దిగితే భయపడేది
లేదు మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



6 లో

## జవాన్లతో కలిసి దీపావళి వేడుకలు

### మోదీ బాటలో పలువురు ప్రముఖులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సర సరిహద్దు జవాన్లతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడం, వారిలో నైతిక స్థైరాన్ని మరింత పెంచుతూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది.



మిగతా 2 లో

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

### పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా

### ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి



6 లో



తెలంగాణ సమాజం

# సంపాదకీయం

## దీపాల వెలుగుల పరమార్థమే దీపావళి

దీపావళి అంటే దీపముల వరుస. చీకటి నుంచి వెలుగులోకి రావడం అనేది అంతరార్థం. మనచుట్టూ ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళి. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి. నరక చతుర్దశి రోజున అభ్యంగన స్నానం చేయాలి. అమావాస్య కనుక ప్రపంచమంతా చీకట్లు ఆవరించి ఉంటాయి. ఈ చీకట్లను పాదోలేందుకు దీపాలు వెలిగించాలన్న ఆలోచనతోనే దీపావళి జరుపుతారు. దీపాల వెలుగుల కారణంగా చీడపీడలు, పురుగూ పుట్రా, అడవి జంతువుల భయం ఉండదన్న భావన కూడా ఉంది. నరకాసురుడు మరణించిన రోజుగా నరకచతుర్దశినీ, దీపావళినీ వేడుక చేసుకుంటాం. ఈ పండుగ నుంచి మనం గ్రహించాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ పండుగను నరకాసుర వధకు సంకేతంగా కాదు, మన లోపల ఉన్న దోషాలను తొలగించుకోవడానికి ఒక సంకల్పంగా జరుపుకోవాలి. అప్పుడే అది నిజమైన దీపావళి అవుతుంది. లేకపోతే డబ్బు ఖర్చు, నూనె ఖర్చు, టపాకాయల ఖర్చు తప్ప ప్రయోజనం ఉండదు.

నరకం వలన భయం లేకుండా నరక చతుర్దశి నాడు స్నానం చెయ్యాలని నరక చతుర్దశి గురించి యమధర్మరాజుని ఉద్దేశించి చెప్పినట్లు భవిష్య పురాణం చెబుతోంది. శ్రీరాముడు ఆశ్వయుజ మాసంలో విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించి అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడయ్యాడు. మహావిష్ణువు వామనావతారం ఎత్తి బలిచక్రవర్తిని పాతాళ లోకానికి పంపించాడు. అయినప్పటికీ బలి శ్రీహరినే ధ్యానిం చాడు. దానికి సంతోషించిన శ్రీహరి 'నీవు దీపావళి రోజున పాతాళ లోకం నుంచి భూలోకానికి వచ్చి ఈ ఒక్కరోజు పరిపాలన చెయ్యి' అన్నాడు. ఆ రోజు వెలిగించే దీపాలకే బలిదీపం అని పేరు. వరాహావతారం లో విష్ణుమూర్తికి, భూదేవికి జన్మించినవాడే నరకాసురుడు. బ్రహ్మ వల్ల వరాలు పొంది దేవతల్ని బాధ పెట్టాడు. దేవతలందరూ దేవేంద్రుని వద్దకు వెళ్లి తమ బాధ చెప్పుకోగా దేవేంద్రుడు దేవతలందరితో కలిసి విష్ణు మూర్తి వద్దకు వెళ్లి ప్రార్థించగా శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకుడిని వధించారు. భూదేవి కూడా నరకుడి మరణానికి బాధపడలేదు. ఆమె అతనొక్కడికే తల్లి కాదు, భూమి మీద జీవించే ప్రతివారికి తల్లే కదా. పుత్ర శోకాన్ని మరచి నరకుని పేరు మీద పండుగగా ప్రజలు జరుపుకోవాలని శ్రీమహావిష్ణువుని ప్రార్థించింది. అదే నరక చతుర్దశి. ఆ తర్వాత రోజే ఆనందోత్సాహాలతో జరుపుకునే దీపావళి పండుగ. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నింపే పండుగ దీపావళి. చీకటిపై వెలుగు, చెడుపైన మంచి, అజ్ఞానం మీద జ్ఞానం సాధించిన గెలుపునకు ప్రతీక ఈ పండుగ. దీపావళి పండుగ అంటే ప్రముఖంగా గుర్తొచ్చేవి పట్టుబట్టలు, పిండివంటలు, బాణాసంచా, దీపాల కాంతులు. దేశ ప్రజలు తమదైన శైలిలో పండుగను ఒక్కో చోట ఒక్కో విధంగా చేసుకుంటారు. ఉత్తర, దక్షిణ భారత ప్రజలు తమదైన సంప్రదాయాలతో, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారు. అయితే ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో పండుగ జరుపుకునే పద్ధతులలే కాదు అందుకు గల కారణాలు కూడా వేరు. పండుగ ఎందుకు జరుపుకుంటున్నారనే దానిపై ఒక్కో ప్రాంతంలో ఒక్కో కథ ప్రచారంలో ఉంది. శ్రీ మహావిష్ణువు వరాహ అవతారంలో ఉండగా వరాహస్వామి, భూదేవిలకు అసుర సంధ్యా సమయంలో నరకుడు జన్మిస్తాడు. తప్పస్సుతో శివుడి చేత వరం పొంది దేవమానవులను చిత్రహింసలకు గురి చేస్తుంటాడు. నరకాసురుడు తల్లి చేతుల్లోనే చంప బడాలనే వరం పొందిన కారణంగా ఎదురులేని వాడై లోకాలను ముప్పతిప్పలు పెడుతుంటాడు. దీంతో భయాందోళనకు

గురైన దేవతలు శ్రీ మహావిష్ణువుని శరణువేడుతారు. వారికి అభయమిచ్చిన విష్ణువు భూదేవీ సమేతంగా శ్రీ కృష్ణ సత్యభామలుగా భూలోకంలో జన్మిస్తారు. నరకుని దురాగతాలు పెచ్చుమీరిన అనంతరం శ్రీకృష్ణుడు నరకుడిపై యుద్ధం ప్రకటిస్తాడు. భార్య సత్యభామను వెంటతీసుకెళతాడు. అక్కడి ఇరు వర్గాలకు భీకర యుద్ధం జరుగుతుంది. చివరకు నరకుడి వరం కారణంగా తల్లి అయిన సత్యభామ చేతిలోనే మరణిస్తాడు. దీంతో అతడి చెరలో ఉన్న దేవమానవులకు విముక్తి దొరకుతుంది. నరకాసురుడు మరణించాడన్న ఆనందంలో ప్రజలు దీపాలు వెలిగించి, బాణాసంచా పేల్చి పండుగ చేసుకున్నారు. శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారమైన రామచంద్రుడు.. సీతను అపహరించిన రావణుడితో భీకర యుద్ధం చేస్తాడు. ఈ యుద్ధంలో రావణుడు మరణిస్తాడు. అప్పటికే రాముడి 14 ఏళ్ల వనవాసం ముగుస్తుంది. దీంతో రాముడు.. సీత,లక్ష్మణ,ఆంజనేయ సమేతంగా అయోధ్యకు తిరిగి వెళతాడు. అనంతరం రాముడు పట్టాభిషిక్తుడవుతాడు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఆనందంతో పండుగ జరుపుకున్నారు. గదిని ఆవరించిన అంధకారం దీపం వెలిగించగానే మాయమైనట్లు అనేక జన్మలలో చేసిన పాపాలు భగవంతుని కరుణాకటాక్షాలతో దూరం అవ్వడమే దీపావళ అని పెద్దల ఉవాచ. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాస ప్రారంభంలో దేవీ నవరాత్రులు, నరక చతుర్దశి, దీపావళి పండుగలు రావడం విశేషం. త్రయోదశి రోజు రాత్రి అపమృత్యు నివారణ కోసం దీపాలు వెలిగించి ఇంటిముందు ఉంచాలి.

# ఆ ఏరివేతల వెనుక హోంశాఖ మంత్రి అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఆ సమాచారం ఇచ్చింది తానే అని డేవిడ్ పార్లమెంటరీ ప్యానెల్ భేటీలో తెలిపారు. సిక్కు వేర్పాటువాదుల హత్యకు ప్లాన్ వేసిన వ్యక్తి షానేనా అని ఓ జర్నలిస్టు అడిగారని, అయితే ఆ వ్యక్తికి అవునని తాను సమాధానం ఇచ్చినట్లు మారిసన్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

ఏపీలో ఉన్న మానవ వనరులు, భూమి లభ్యత, వాతావరణ పరిస్థితులు వారికి వివరించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరక్టర్ రేచల్ స్కాఫ్‌ను కలిసి ఏపీలో పెట్టుబడుల అవకాశాలు పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు లోకేష్. "క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధనకు నాయకత్వం ఉపకరిస్తుంది. స్మార్ట్ గవర్నెన్స్ కోసం ఎపి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలులో క్లౌడ్ సేవలు కీలక పాత్ర వహించే అవకాశాలున్నాయి. ఏఐ మిషన్ లెర్నింగ్‌లో మీరు చూపిస్తున్న శ్రద్ధ, నిబద్ధత ఏపీని ఎఐ ఇన్నొవేషన్ కేంద్రంగా మార్చాలన్న మా ఆశయానికి ఊతమిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్, డిజిటల్ గవర్నెన్స్ మెరుగుదల, ఈ-గవర్నెన్స్ కార్యక్రమాలకు సహకారం అందించాలి"అని కోరారు. పెప్సికో మాజీ ఛైర్మన్ సిఇఓ ఇంద్రానూయితో భేటీ అయ్యాను. చంద్రబాబు నేతృత్వంలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలుచేస్తూ వేగవంతమైన అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని వివరించారు. టెక్నాలజీ, తయారీరంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాత్మక కృషిలో పెప్సికో భాగస్వాములు అవ్వాలని కోరారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఏపీ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షిహ్?తో భేటీ అయ్యారు. టెక్ స్టార్టప్?లకు ఏఐ టూల్స్, మెంటార్ షిప్ అందించాలని.. ఏఐ ఆధారిత పరిశ్రమల కోసం యువతకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యాసంస్థలతో సేల్స్ ఫోర్స్ సంస్థ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. రెవేచర్ సిఇఓ అశ్విన్ భరత్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్ టాలెంట్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పడానికి రెవేచర్ భాగస్వామ్యం వహించాలని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య కార్యక్రమాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇతర డిమాండ్ ఉన్న ఐటి నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు. ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు. వాటిని ఎవరు పంచాలనేది దానిపై కొట్లాట మొదలైందన్నారు. కలెక్టర్‌లతో కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఆ నిధులు అందజేస్తామని చెబుతున్నారన్నారు. మునిసిపాలిటీలలో 250 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తాగునీటి కోసం విడుదల చేసిందన్నారు. మా పైసలు తీసుకుని మా భాగస్వామ్యం లేకుండా ఇళ్లను పంచిపెడితే కచ్చితంగా అడ్డుకుంటాం. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబాటు కావు. ప్రతి స్కీంకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టే భావదారిద్య్రం ఉంది. మూసీ శుద్ధి, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు . అభివృద్ధి పేరుతో కార్పోరేట్ కంపెనీలకు పనులు అప్పజెబితే మాత్రం వ్యతిరేకిస్తాం. మూసీకి కొండ పోచమ్మ సాగర్ నుంచి నీరు తెస్తే 1500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మల్లన్న సాగర్ నుంచి నీరు తెస్తే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పేదోళ్లు కట్టిన ఇంటి వద్ద 50 మీటర్ల దూరం అభివృద్ధి చేస్తాం అంటున్నారు. మూసీ అభివృద్ధిలో క్విడ్ ప్రోక్రో ఉన్నట్లు అనుమానం ఉంది. ప్రజలు బీఆర్ఎస్‌కు సీఆర్ఎస్ ఇచ్చారు.. వారిని ఫాం హౌస్‌లకు పరిమితం చేశారు. పేదోళ్లకు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇస్తుంది. కుక్కతోక పటాకులు పేలుస్తారా .. సుతీల్ బాంబు పేలుస్తారా చూడాలి. అదిపేలుస్తాం ఇది పేలుస్తాం అని బ్రేకింగ్ ప్లేట్ల కోసం మాట్లాడకుండా అవినీతిపరులను అరెస్టు చేస్తే మేం స్వాగతిస్తాం అని ఎంపీ రఘునందర్ రావు వెల్లడించారు.

# దేశానికి రోల్‌మోడల్‌గా బిసి కులగణన!!

మొదటి పేజీ తరువాయి

నవంబర్ 6న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తోంది. ఈమేరకు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. కులగణన తర్వాత ఏయే సంక్షేమ కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించాలో తెలిసే అవకాశం ఉంది. త్వరలో దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రులు తెలిపారు. త్వరలో అన్ని జిల్లాల్లో కులగణనపై సమావేశాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన చేస్తున్నామన్నారు. సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశమంతా తెలంగాణను అనుసరిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది బీసీ కులగణన కాదు.. సమగ్ర కులగణన అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. కులగణన సర్వేను కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న విషయంగా తీసుకుందన్నారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు మెగా హెల్త్ చెకప్ లాంటిదన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ అన్ని పరిస్థితులు చూశారు... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేయాలని నిర్ణయించారు. కులగణన నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ 2న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలోపు సమగ్ర కులగణన సర్వేను హైకోర్టుకు అందిస్తామన్నారు. రాహుల్ ఇచ్చిన మాటను నెరవేర్చబోతున్నామన్నారు. రాహుల్ ప్రధాని కావడానికి తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 31 లోగా కులగణన పూర్తి చేస్తామన్నారు. కులగణనపై నవంబర్ 5 లేదా 6 న రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని చెప్పారు. కేంద్రం చేపట్టబోయే జనగణనలో ఓబీసీ కులగణను చేర్చాలని కోరుతామన్నారు. ప్రభుత్వ ఆదాయన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచుతామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన పక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 50 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణలో కులగణన పక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించ డమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమిం చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు కమిషన్

మొదటి పేజీ తరువాయి

బిసి రిజర్వేషన్లను త్వరగా తేల్చితే స్థానిక ఎన్నికల్లో లబ్ధి ఉంటుందని పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు దేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు.

# విద్యుత్ చార్జీలు పెంచకుండా అడ్డుకున్నాం

సామాన్యుడిపై విద్యుత్ భారం పడకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ ముందు తమ వాదనలు బలంగా వినిపించి పేద ప్రజలపై భారం పడకుండా చూడడంలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన గొప్ప విజయం సాధించిందని అంటున్నారు. విద్యుత్ బిల్లుల తగ్గింపుపై విజయం సాధించిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జవాన్లతో కలిసి దీపావళి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది మోదీ బాటలోనే ఆర్మీ ప్రముఖులంతా దేశంలోని పలు సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సాహస జవాన్లతో దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈసారి పోర్ట్ బ్లెయిర్‌లో అండమాన్ నికోబార్ కమాండ్ దళాలతో కలిసి దీపావళి వేడుకలు జరపుకోనున్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అరుణాచల్ ప్రదేశ్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి వెళ్లారు. అక్కడే వీరు సరిహద్దు బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. నేవీ చీఫ్ అడ్మిర్ ద్వినేష్ త్రివేది గుజరాత్‌లోని పోర్‌బందర్ చేరుకున్నారు. అక్కడి నేవీ సిబ్బందితో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. పాకిస్థాన్ వైపు నుంచి నిషేధిత స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ పోర్ట్ చాలా కీలకంగా ఉంది. భారత వాయిసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈసారి జమ్మూకశ్మీర్ సెక్టార్‌లో బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి దీపావళి పండుగను సరిహద్దుల్లోని ఫ్రంట్ పోస్ట్ బలగాలతో జరుపుకోవడం ప్రధాని పదేళ్లుగా కొనసాగిస్తుండగా, దసరా పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 2019లో రక్షణ శాఖ మంత్రి ఈ ఆయుధ పూజ ప్రారంభించారు. ఆ సమయంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో తొలి రాఫెల్‌ను ప్రవేశపెట్టేందుకు రాజ్‌నాథ్ ఫ్రాన్స్ వెళ్లివచ్చారు. రాజ్‌నాథ్ బాటలోనే ఆర్మీ చీఫ్ సహా పలువురు సీనియర్ అధికారులు సిక్కిం, పశ్చిమబెంగాల్ సహా పలు చోట్ల దసరా వేడుకలను బలగాల మధ్య జరుపుకొన్నారు.

# నేడు భారత్ ముక్తి మోర్చా, పిచడా వర్గ్ మోర్చా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం

**కులాదరిత జనగణన తోనే సామాజిక న్యాయం మాస్ సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్ట్యా నాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీసీ మోర్చా మండల కన్వీనర్ ప్రవీణ్ ముదిరాజ్**

**పరిగి అక్టోబర్ 31 తెలంగాణ సమాజం రిపోర్ట్**




వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం లోని అమరవీరుల చౌరస్తా లో గట్ట్యా నాయక్, గోవింద్ నాయక్ వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ద్వారా కులాదరిత జనాభా లెక్కలు సేకరించి ఓబీసీ వర్గానికి వారి జనాభా దమాషా ప్రకారం అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని 1931 నుండి ఇప్పటివరకు బీసీ జనగణన చెయ్యలేదు 1931 బ్రిటిష్ వారు చేసిన లెక్కల ప్రకారమే ఈ దేశం లో బీసీ లు 52% ఉన్నారు అంటే సుమారు 95 సంవత్సరాలనుండి బీసీ లకు జనగణన చెయ్యలేదు కేంద్ర ప్రభుత్వాలు బీజేపీ, కాంగ్రెస్ 50 సంవత్సరాలనుండి కాంగ్రెస్ చెయ్యలేదు, తర్వాత బీజేపీ మేము అధికారం లో వస్తే బీసీ లకు జనాభా లెక్కలుచేస్తాము అని చెప్పి 2014 నుండి ఇప్పటివరకు బీసీ జనాభా లెక్కల పేరు ఎత్తుతలేదు చెయ్యకపోగా 2023 లో బీసీ జనాభా లెక్కలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు లో అఫిడవిట్ దాఖాలు చేసింది బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు సాధ్యం కాదు అని ఇప్పటికైనా బీసీ సోదరులు మేలుకోవాలి అని వారు అన్నారు అలాగే ఎస్సీ, ఎస్టి, వర్గాలకు పెరిగిన వారి జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలి ఈ డబ్బులు ఎస్ రిజర్వేషన్లు అమలు అయినా తర్వాత రిజర్వేషన్ పైన ఉన్న 50% పరిది తొలిగిపోయింది కాబట్టి కులాదరిత జనాభా లెక్కలు సేకరించి వరకు బీసీ లకు మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారం 52% రిజర్వేషన్ అమలు చెయ్యాలని అన్నారు,ఓబీసీ రిజర్వేషన్ పై విధించిన రాజ్యాంగ వ్యతిరేకమైన క్రిమిలేయర్ నిభందనను తొలగించలని అలాగే ఎస్సీ, ఎస్టి, రిజర్వేషన్ పై సుప్రీం కోర్టు ద్వారా విధించబడిన క్రిమిలేయర్ నిభందనను తొలగించాలని ఓబీసీ రిజర్వేషన్లు అమలు అయినా నాటి నుండి నేటి వరకు కేంద్ర ప్రభుత్వాలు కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ బీసీ లకు కేటాయించిన 27శాతం పూర్తి చెయ్యలేదు అందువల్ల మండల్ కమిషన్ సిఫారసు ప్రకారం దేశం లో ఓబీసీ లకు వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చెయ్యాలి అని అన్నారు అలాగే వజ్రా అయూదాం లాంటి ఓటు హక్కు ను జీరో చెయ్యడానికి దేశం లో ప్రభుత్వాలు ఈవీఎం ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ లను తీసుకోని వచ్చాయి,కావున ఈవీఎం మిషన్లను బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యం ను భారత రాజ్యాంగం ను రక్షించాలని అన్నారు ఈ కార్యక్రమం లో బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాస్ సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్ట్యా నాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, పిచడా వర్గ్ మోర్చా ఓబీసీ మోర్చా దోమ మండల కన్వీనర్ ప్రవీణ్ ముదిరాజ్, వినోద్ నాయక్, రవీందర్ నాయక్, భారతీయ విద్యార్థి మోర్చా బీవీఎం కార్యకర్తలు ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కి వినతి పత్రం డిడబ్ల్యు ఓ

**పరిగి అక్టోబర్ 31 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లాలో తమకు అవసరమైన పరికరాల కోసం ఎదురుచూస్తున్న వికలాంగులందరికీ వారికి అవసరమైన పరికరాలు ఇప్పించట గురించి అయ్యా పై విషయం అనుసరించి తమరికి తెలియపరచ ముఖ్య విషయం ఏమనగా పోతురాజు సుధీర్ నేను నవాబు పేట మండలానికి చెందిన వికలాంగుడు మరియు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడను మా సంఘం కమిటీల ఏర్పాటు నిమిత్తం జిల్లాలో వివిధ మండలాల్లో గ్రామాల్లోకి వెళ్లినప్పుడు అనేకమంది వికలాంగులు ట్రై సైకిల్స్ త్రీ వీలర్ మోటార్ వెహికల్స్ వాహనాలు ల్యాప్టాప్స్ సంక కర్రలు చార్జింగ్ ట్రై సైకిల్స్ లేక చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నా దృష్టికి తీసుకువచ్చినారు కావున తమరి సహకారంతో జిల్లాలో ఉన్న వికలాంగులందరికీ ప్రభుత్వం నుంచి అవసరమైన పరికరాలను అందించగలరని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తూ మీ పోతురాజు సుధీర్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మండల అధ్యక్షులు



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి

**దోమ అక్టోబర్ 31 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా దోమ మండలం గుండాల్ తాండ లో చందర్ %వా/రా% బాబ్యనాయక్ కొన్ని రోజులుగాఅనారోగ్యంతో బాధపడుతూస్వర్గస్తులయ్యారు వారి కుటుంబం గురించి తెలుసుకొని పెద్దలు పట్లోల్ల ప్రభాకర్ రెడ్డివారికుటుంబానికి ధైర్యం చెప్పి5000రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది పెద్ద ఎత్తున ప్రభాకర్ రెడ్డి దోమ దస్తయ్య మల్లారెడ్డి మాజీ ఎంపిటిసి బాలప్ప మాల శ్రీను మాణిక్ రెడ్డి దోమ శ్రీను మాజీ సర్పంచ్ నార్య చందర్ మల్లేష్ సంతోష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు




# మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్శిటీ !!

**ఒక స్వప్నం ఫలించిన రోజు నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి నింపిన పాలమూరు యూనివర్శిటీ, ఇప్పుడు విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపాలి. వచ్చే విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయి పాలమూరు యూనివర్శిటీ లోని ఇంజనీరింగ్ కళాశాల లో మన మహబూబ్ నగర్ విద్యార్థులకు అధిక సంఖ్యలో సీట్లు రావాలి. అభినందన సభకు వేలాది గా తరలివచ్చిన విద్యార్థులు**

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 31**

ఒక స్వప్నం ఫలించిన రోజు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించినందుకు పాలమూరు యునివర్సిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఏర్పాటు చేసిన అభినందన సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు యూనివర్సిటీ కి నాకు తల్లి బిడ్డకు ఉన్న పేగు బంధం అని, 2012 లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న వేళ నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న పాలమూరు యూనివర్సిటీ కి నిధులు మంజూరు విషయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారిని యూనివర్సిటీ కి రప్పించే ప్రయత్నం లో ఇక్కడ ఉన్న విద్యార్థులు, యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కూలంకుషంగా చర్చించి సంవత్సరంలో 364 రోజులు ఉద్యమం చెద్దాం కానీ, ఒక్క రోజు ఉద్యమం ఆపి ముఖ్యమంత్రి గారికి సహకరిస్తే, మన యునివర్సిటీ కి నిధులు మంజూరు చేసుకొనే అవకాశం ఉంటుంది అని ఒప్పించి, ముఖ్యమంత్రి గారి సభలో ఎలాంటి అలజడి చేరకుండా చాలా క్రమశిక్షణతో నాటి సభను విజయవంతం చేయడం జరిగింది. ఆరోజు ఎంతో విలువైన 18 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. పాలమూరు యూనివర్సిటీ ఏ ఒక్కరి కృషి ఫలితమో కాదని, అందరి సమిష్టి కృషి అని , పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధి వెనుక ఒక వ్యక్తి లేదని , ఒక శక్తి ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆశీర్వాదం, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో నేడు పాలమూరు యూనివర్సిటీ ఈ స్థాయికి చేరుకుందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరి సహాయం సహకారాలు అందించడం ద్వారానే ఇది సాధ్యమయింది అని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు ఎంతో సుదినం అని, మన పాలమూరు యూనివర్సిటీ లో నూతనంగా ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా




ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈరోజు ఇంత మంది విద్యార్థులను ఇక్కడ కు రప్పించడం లో ఒక మంచి ఉద్దేశం దాగి ఉందని, ఎంత దూరం ప్రయాణం చేయాలన్నా, తొలి అడుగు తోనే ప్రయాణం ప్రారంభం అవుతుందనే నిజాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని , ఇక్కడ వచ్చిన విద్యార్థులు కనీసం 10 శాతం మందికి అయినా ఈ పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కళాశాలలో సీటు సాధించాలని ఒక లక్ష్యం నిర్దేశించుకొని, ఇదే యునివర్సిటీ లో మీ భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అని ఆయన సూచించారు. ప్రముఖ ఐటిఐ లతో టై అప్ అయ్యి పాలమూరు యూనివర్సిటీని ప్రపంచంలోనే ప్రఖ్యాత విశ్వవిద్యాలయం గా రూపొందించుకొందాం అని , ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలకు పాలమూరు యూనివర్సిటీ చిరునామా గా మార్చుకుందామని ఆయన చెప్పారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిఎన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మారే పల్లి సురేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, పురపాలక కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాలమూరు యూనివర్సిటీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు యువకుడు బలి

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

చెన్నారావుపేట మండల కేంద్రానికి అతికొద్ది దూరంలోనే అకస్మాత్తుగా పడిన పిడుగుపాటుకు కోనాపురం,కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన కొర్ర నాగరాజు 30 సంవత్సరాల వయసు గల యువకుడు పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినారు, కుటుంబం మరియు, తండా వాసులు శోకసముద్రంలో మునిగినారు ఇప్పుడిప్పుడే అంచలంచలుగా ఎదుగుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపుతున్న కొర్ర నాగరాజు మృతి పలువురిని కలవరపరిచింది తన భార్య కుమారుడు రోధిస్తా ఉంటే అది చూసిన చుట్టుపక్కల ప్రజలు కన్నీరు మున్నీరుగా కంటతడి పెట్టినారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని తండ ప్రజలు, ప్రభుత్వ అధికారులను కోరినారు.





# అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

**25లక్షల దీపాల వెలగింపుతో గిన్నిస్ రికార్డు**

**అయోధ్య రామాలయ ప్రతిష్ట తరవాత తొలి ఉత్సవం**

**దీపహారతితో ధగధగలాడిన సరయూ తీరం**

**దోపోత్సవాన్ని ప్రారంభించిన సిఎం యోగి**

**అయోధ్య,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**



రామప్రతిష్ట తరవాత వచ్చిన దీపావళి వెలుగులతో అయోధ్య ధగధగలాడింది. సరయూ తీరం పులకించింది. భక్తజనం పరశించింది. దీపోత్సవంతో అయోధ్య వెలుగులు విరజిమ్మింది. దీపావళి సందర్భంగా అయోధ్యలోని సరయూ నది తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల ప్రమిదలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. రామమందిరం ప్రారంభమైన తర్వాత తొలిసారి వేడుకలు కావడంతో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గిన్నిస్ రికార్డుల్లోకెక్కేలా ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందుకు సంబంధించి 55 ఘాట్‌లలో ఏర్పాటు చేసిన ప్రమిదలను ప్రత్యేక డ్రోన్లతో గిన్నిస్ ప్రతినిధులు లెక్కించారు. 25 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు.. దాదాపు 28 లక్షల ప్రమిదలను ముందస్తుగానే ఆర్డర్ చేశారు.రామమందిరంతోపాటు పరిసర ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో 30వేల మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఓ ఘాట్ వద్ద 80వేల దీపాలతో స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించారు.పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవు నెయ్యితో లక్షన్నర దీపాలను వెలిగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేసి.. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మయన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియాకు చెందిన కళాకారులతో వేదిక వద్ద ప్రదర్శన నిర్వహించారు.ఘాట్‌ల వద్ద దాదాపు 5 నుంచి 6వేల మంది అతిథుల కోసం ఏర్పాట్లు చేశారు. లైవ్ కవరేజీ కోసం పెద్ద తెరలు ఏర్పాటు చేశారు. నగరం మొత్తం దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.మొత్తంగా బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది. అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి దీపోత్సవ్‌ను యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిస్తూ, ఈనాటి దీపోత్సవ్ మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మనమంతా జరుపుకుంటున్న 8వ దీపోత్సవమని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ్ జరుపుతున్నప్పుడు... యోగీజీ రామమందిరం నిర్మించడని ప్రతి ఒక్కరూ అడిగేవారని, రాముడు త్వరలోనే మనందరికీ ఆశీర్వదిస్తాడని ఆరోజు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. రామాలయ నిర్మాణం కలసాకారమైనందుకు ప్రధాని మోదీకి మనమంతా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. యావద్దేశం కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్న సమయంలో ప్రధాని అయోధ్యకు వచ్చిన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఈరోజు అయోధ్య వెలిగిపోతోందని, ఇవాళ వెలుగుతున్నవి కేవలం దివ్వెలు కావని, సనాతన ధర్మ విశ్వాసని చెప్పారు. ఈరోజు మన కాశీ వెలిగిపోతోంది. భవ్య కాశీని ఈరోజు యావత్ ప్రపంచం చూస్తోందని గర్వంగా చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో కలిసి టూరిజం యాప్‌ను, అయోధ్య మేయర్ రాసిన ఒక పుస్తకాన్ని యోగి ఆదిత్యనాథ్ విడుదల చేశారు.

తెలంగాణ సమాజం

# డఫోడిల్స్ పాఠశాలలో కాలుష్య రహిత దీపావళి పై అవగాహనా సదస్సు

## డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిది**

నర్సంపేట పట్టణ కేంద్రంలోని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలోని అధినేత చింతల నరేందర్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి అంటి క్రాకర్స్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతి ఒకరికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత చింతల నరేందర్ మాట్లాడుతూ..ప్రకృతి మనుషులను విడదీయరాని అనుబంధం మనం ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కాలుష్యం మరింత పెంచేలా బాణసంచా కాలిస్తే మన మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. రణగొణ ధ్వనులతో కూడిన బాణాసంచా పేలుళ్లతో వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు తీవ్రఇబ్బందులుంటాయి. చిన్నారులు, గర్భిణుల కు భద్రత ఇవ్వాలన్నా పర్యావరణహిత బాణసంచాలే మేలు అని ప్రతి ఒక్కరు కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని అవగాహన కల్పించారు.అనంతరం అధ్యాపక బృందానికి, విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




# కంది కంటే అంజయ్య చిత్రపటానికి నివాళులర్పించి సంతాప సభలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 30.**

మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గా కీర్తిశేషులు కందికంటి అంజయ్య తన తోటి ఉద్యోగుల పక్షాన పలు సమస్యల పరిష్కారం కోసం పోరాడి జనంలో బ్రతికి ఉన్నారని ఆయన అనేక సేవలందించారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ వాపోయారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జాతీయ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కీర్తిశేషులు కంది కంటి అంజయ్య సంతాప సభ ఘనంగా నిర్వహించారు.ఈ సంతాప సభకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంజయ్య ఉద్యోగ బాధ్యతలు కుటుంబ బాధ్యతలను తన తోటి సహా ఉద్యోగుల సమస్యల పట్ల వెంటనే స్పందించే వారు అని నిత్యం సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అలాంటివారు మన మధ్య లేకుండా వెళ్లిపోవడం చాలా బాధాకరమని వారు లేని లోటు కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటి వ్యక్తిత్వం ఉన్న మనిషి తప్పక పరలోకమే చేరుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి యస్ నకిరేకల్ ప్రముఖులు నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రధాన రోడ్డుపై పారుతున్నమురుగు నీటి సమస్యకు పరిష్కారం

## ఎం పి ఓ భాస్కర్ గౌడ్

## హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**(కులకచర్ల :తెలంగాణ సమాజం : అక్టోబర్ :30)**

నిత్యం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రయాణికులు తిరుగే ప్రధాన రోడ్డుపై మురుగునీరు పారుతు, ప్రజలు, ప్రయాణికులు దూర్వాసన పీల్చి రోగాల పాలైన పట్టించుకున్నవారేలేరు. మండల కేంద్రం కుల్కచర్ల గ్రామపంచాయతీలో బస్టాండ్ నుండి గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీరు రోడ్డుపైపారుతున్నది.గ్రామపంచాయతీ పాలకవర్గం కాలపరిమితి ముగియడంతో గ్రామ ప్రజలు మండల పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎంపీవో భాస్కర్ గౌడ్ బుధవారము జేసీబీతోను ట్రాక్టర్ల సహాయంతో మట్టి కొట్టించి సమస్యను పరిష్కరించారు. దీనితో ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో కరోబార్, బిల్ కలెక్టర్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన....బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫర్ అసోసియేషన్ రాష్ట్ర అదెక్షులు మహమ్మద్ అన్సర్ హుసేన్

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 31**



బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అన్సార్ హుస్సేన్ గారు తెలంగాణ రాష్ట్ర హైందవ సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరియు రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ల ఈ దీపావళి నుంచి రియల్ ఎస్టేట్స్ రంగం పుంజుకోవాలని మంచి ఆరంభాలు రావాలని కొత్త ఆశలు చిగురించాలని సంతోషకరమైన క్షణాలు నిండి పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఉమ్మడి జిల్లా ముఖ్య సలహాదారులు ఎన్ పి వెంకటేష్ గారు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా హైందవ సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దీపావళి నుండి రియల్ స్టార్ రంగానికి మంచి విజయాలు రావాలని శాంతిని సౌభ్రాతృత్వాన్ని అందించాలని కోరారు, ఉమ్మడి జిల్లా గౌరవ సలహాదారులు బెక్కం జనార్ధన్ గారు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దీపావళి నుండి రియల్ ఎస్టేట్స్ రంగం పుంజుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులలో కొత్త ఆశలు నింపాలని, అంతులేని అవకాశాలు కలగాలనికోరారు, జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ గారు జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దీపావళి నుండి రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ల ఆరోగ్యాలు, సంపద, ఆనందంతో నిండిపోవాలని కోరారు

# ఎండిసిఏ మైదానం

## జలజం సత్యనారాయణ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం !! చేయూత అందిస్తా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 31**

చేయూత అందిస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీకు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ , క్రీడా మైదానం, సత్యమన్న కాలనీలో జలజం సత్యనారాయణ స్మారక 3వ టి10 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇది ఒక మంచి ప్రయత్నం అని, ఇలా క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో దాగిన నైపుణ్యం వెలికి తీసే అవకాశం ఉంటుంది అని ఆయన చెప్పారు. భవిష్యత్తు లో ఇంకా పెద్ద పెద్ద టోర్నీలలో పాల్గొని, మీ తల్లిదండ్రులకు , ఈ జిల్లా కు మంచిపేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ , లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరెక్టర్ రవిచంద్ర, సుశీంద్ర రాయి, ఎండిసిఎ సభ్యులు సురేష్, క్రిష్ణ, వినోద్, బాలరాజు మరియు వివిధ పాఠశాలల పిఇటీ లు పాల్గొన్నారు.




# తెలంగాణ జూనియర్స్ బాలికల జట్టుకి ఎంపికైన పలువురు విద్యార్థులు

## కోకో కోచ్ లు గా నూకల నాగేశ్వరరావు అకాడమీ కోచ్ స్వాతి మేనేజర్ గా నారయ్య ఎంపిక.విద్యార్థులకు అభినందనలు తెలిపిన తెలంగాణ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 30.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని మానసిక శారీరక శక్తిని పెంచుకొని సమాజంలో మంచి నైపుణ్యత సాధించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలంగాణ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి కోకో జిల్లా కోచ్ నూకల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం మహబూబ్నగర్లో 43వ తెలంగాణ ఇంటర్ డిస్టిక్ అసోసియేషన్ కోకో ఛాంపియన్ టోర్నమెంట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా రెండో ప్లేస్ లో విజేతగా నిలిచింది.తెలంగాణ జూనియర్స్ బాలికల జట్టుకి ఎంపికైన వారిలో నూకల వైశాలి తండ్రి నూకల నాగేశ్వరరావు (దామరచర్ల) మెగావత హరిత తండ్రి బాలు ( గాల్ తండా ) భూక్య స్వప్న తండ్రి తిరుమలగిరి భూక్య హనుమంతు (దేవల తండా ) అనువారు ఉండగా దామరచర్ల మండలం నుండి నూకల వైశాలి తెలంగాణ కోకో కెప్టెన్ గా ఎంపికైనట్టు తెలిపారు.ఈ టోర్నమెంట్ ఉత్తరప్రదేశ్ అలీగడ్ లో వచ్చేనెల 25 నుండి 29 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే వీరంతా తెలంగాణ గురుకులలో చదివే విద్యార్థులు కావడం గర్వకారణం అని అన్నారు.పేదరికంలో పుట్టి క్రీడల్లో రాణిస్తున్న వారికి తెలంగాణ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి,నూకల నాగేశ్వరరావు అకాడమీ కోచ్ స్వాతి అభినందనలు తెలిపారు.






# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

## ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపిన అక్షర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ యాజమాన్యం !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 31**

అక్షర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ ద్వారా డి ఎం ఎల్ టి , ఓటి మరియు అనస్తీషియా డిప్లమా కోర్సులకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన నేపథ్యంలో వారు ఈరోజు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, అక్షర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ యాజ్యమాన్యం సభ్యులు సునయ పర్వీన , పద్మ తదితరులు పాల్గొన్నారు.



# బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ క్రీయా శీల కార్యకర్తల సమావేశం !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 31**

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కే. రాములు గారి కామెంట్స్:-సభ్య త్వాల సంఖ్య పెరిగితేనే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు సాధ్యం అవుతుంది.అందుకని ప్రతి భూతుల్లో ఇద్దరు క్రియశీల సభ్యత్వం పొందాల్సిన అవసరం ఉంది. క్రియ శీల సభ్యునిగా సభ్యత్వం తీసుకునేందుకు కనీసం 100 మందిని సభ్యత్వాలు చేయించాలి.ఇలా ప్రతి బూతుకు 200 సభ్యత్వాలు చేసి బూత్ స్థాయిలో బిజెపి బలాన్ని పెంచుకోవాలి. పార్టీ కోసం కష్టపడి క్షేత్రస్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ ఇచ్చిన టార్గెట్ చేసినవారికి మండల ,జిల్లా స్థాయిలో బాధ్యతలు పొందే అవకాశం ఉంటుంది.బాధ్యత గల ప్రతి కార్యకర్త వారికి పార్టీ ఇచ్చిన టార్గెట్ ను సమయాన్ని కి సభ్యత్వాలు చేయించడం పూర్తి చేయాలి. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు ,రవీందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిలి గారి రమేష్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ వాల్మీకి, రాపోతుల శ్రీనివాస్ గౌడ్, రాజేష్ సుబ్రహ్మణ్యం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని

## తహసిల్దార్ కి మెమొరండం ఇచ్చిన నాన్ ట్రైబల్స్ కమిటీ

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 30**

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులు (నాన్ ట్రైబల్స్) కు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని స్థానిక తహసిల్దార్ కి నాన్ ట్రైబల్స్ కమిటీ పక్షాన మెమొరండం ఇవ్వడం జరిగింది అనంతరం జరిగిన సమావేశంలో కన్వీనర్ కత్తి స్వామి మాట్లాడుతూ గూడూరు తో పాటు ఇతర ఏజెన్సీ గ్రామాలలో ఏజెన్సీ చట్టాలు అమలు కాకముందు నుండి నివసిస్తున్న బీసీ ఎస్సీ, ఓసి మైనారిటీ లు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని రాజ్యాంగం కల్పించిన క్లాస్ 5,6 షెడ్యూల్లో గిరిజనేతరులకు కూడా హక్కులు పొందుపరచబడి ఉన్నాయని గుర్తు చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపరిచి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించి గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా సమాన హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాన్ ట్రైబల్స్ కమిటీ నాయకులు మే రెడ్డి సురేందర్, కాల్ సాని వేణు మాధవరెడ్డి ,పాండవుల మల్లయ్య, నూకల ఉపేందర్, రూపురెడ్డి వెంకటరెడ్డి ,పడాల నాగరాజు ,ఎండి కరీం ,వల్లపు శ్రీనివాస్ ,కుండే కిషన్ ,తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాల తనిఖీ చేసిన గూడూరు సి ఐ బాబురావు

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 30**


మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గూడూరు పోలీసులు వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి సరైన పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా వాహనాలకు సరైన పత్రాలు ఉండేలా చూసుకోవాలని వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండే విధంగా ఉండాలని లేనటువంటి వాహనాలను తప్పనిసరిగా సీజ్ చేయబడుతుందని వాహనదారులకు తెలిపారు అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడప కూడదని హెచ్చరించారు వాహనాలపై పెండింగ్ చాలన్ లను తక్షణమే కట్టాలని తెలిపారు ఈ వాహనాలు తనిఖీలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) లక్ష్యం

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 30**

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. గూడూరు, నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లో బుధవారం వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యూ జే ఐ జే యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు. టియు డబ్ల్యూజే (ఐజేయు) గూడూరు మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య, మండల సహాయ కార్యదర్శిఎండి యాకూబ్ అలీ, సదువాల వీరస్వామి, నవనీత్, వెంకటేష్, భూక్య నరసింహ ,బానోత్ నరసింహ, రవీందర్, యాకుబ్ పాషా, రాకేష్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దామరచర్లలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా టపాసు దుకాణాలు.. జనావాసాల మధ్య ఏర్పాటు.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 30.**

దీపావళి పండుగ పురస్కరించుకుని టపాసులు వ్యాపారం చేయాలనుకునేవారి కి మంచి అవకాశం ఐన ఇది చేసేముందు నియమ నిబంధనలు పాటించటం తప్పనిసరి అని ప్రమాదాలు నివారించే%శీ%దుకు మంచి అవసరం.ఇది ఇలా ఉంటే దామరచర్ల మండల కేంద్రంలోని కొందరు వ్యాపారస్తులు మాత్రం టపాసుల వ్యాపారం జనావాసాల మధ్య ఏర్పాటు చేసి నియమ నిబంధనలను తుంగలో తొక్కిటందుకు సిద్ధమయ్యారు.ఈ వ్యాపారం చేయాలనుకునేవారు స్థానిక పోలీసు వారి అనుమతి ఫైర్ ఆఫీసర్ వద్ద ముందస్తుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.అలాగే పాతబడిన టపాకాయలు అమ్మడానికి వీలుండదు.గత కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్ శివకాశి సెంటర్లో బాంబులు పేలి ప్రమాదవశాత్తు కొద్దిమంది చనిపోయి మరి కొంతమంది పరిస్థితి విషమం గా మారిన ఘటన అందరికీ విధితమే కాగా టపాసుల దుకాణాల వద్ద ఎటువంటి ఆటంకాలు జరగకుండా చూసే బాధ్యత యజమానులదే అని చెబుతున్నారు.ఏది ఏమైనా దీపావళి టపాసులు వ్యాపారం తో సొమ్ము చేసుకోవాలనుకునే వ్యాపారస్తులు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని జనావాసాల మధ్య టపాసులు వ్యాపారం నిబంధనలకు విరుద్ధం అంటున్నారు.జనావాసాల మధ్య ఇటువంటి వ్యాపారం చేయరాదని ప్రమాదాల జరిగే సూచనలు ఉంటాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.



# జిల్లా సకల ఉద్యోగుల సమ్మేళనం సమారాధనను విజయవంతం చేయండి.





**అతిధులకు అసౌకర్యంకలిగించొద్దు.కార్యక్రమంఅసాంతంఅప్రమత్తతతో ఉండాలి.**

**%జీూజ%సెక్రటరీజనరల్.ఏలూరిఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**టీఎన్జీవోస్.నాయకులుతెలియజేశారు**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 30**

నవంబర్ నెల 3వ తేదీన జరిగే ఖమ్మం జిల్లా సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమం నిర్వహించే చెరుకూరి వారి తోటను %జీూజ% సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు సందర్శించారు. బుధవారం హైదరాబాద్ నుండి వచ్చిన అయన 3వ తేదీ జరిగే కార్యక్రమ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. హాజరయ్యే అతిథులను సమిష్టిగా ఆహ్వానించి వారికి ఘన స్వాగతం పలకాలని ముఖ్యంగా ప్రధాన వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వేరే మరొక వేదిక ను ఈరోటుచేశామన్నారు. అలాగే ముఖ్య అతిథులు, విశిష్ట అతిధిలు, జిల్లా అధికారులు, ఇతర ఉన్నంతధికారులు, మంత్రులు, ఎం ఎల్ ఏ లు వంటి వారిని ఆహ్వాణించడం ముగిసిందన్నారు. ఆ రోజు జరిగే కార్యక్రమానికి వచ్చిన వారిని సాధారంగా ఆహ్వానించేందుకు ప్రత్యేక బృందలను కేటాయినిన్నట్టు చెప్పారు. ముఖ్యగా భోజనాలు, పార్కింగు, బస వంటి కార్యక్రమాలకు సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్టు వివరించారు.అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమం ఐనందున ఎక్కడ లోటు లేకుండా చూసుకోవాల్సిన భాద్యతలి నిర్వాహక్కులపై ఉందని ప్రతీ ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా ఉన్న అన్ని కేడర్ల ఉద్యిగులు కుటుంబాలతో పాటు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్లప్రజలకు శ్వాసం కల్పించాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి**

**విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే సిబ్బందిపట్లకఠినంగావ్యవహరించాలి**

**ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలి**

**ప్రతి ఆసుపత్రి వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి**

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ -30:**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమావేశం నిర్వహించారు.

సివిల్ ఇన్ ఫ్రా, వైద్య శాఖ సిబ్బంది హాజరు నమోదు, వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ నియామకాల ప్రక్రియ, డ్రగ్స్ (మందుల) నిల్వల సద్వినియోగం, ఆసుపత్రుల నిధుల వినియోగం మొదలగు వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, స్పందించే విధానం చాలా దారుణంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే స్పృహ లేకపోతే పని చేయవద్దని అన్నారు. పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని, ఇది లేకుండా ఎంత మౌళిక వసతులు కల్పించినా ప్రజలలో విశ్వాసం కల్పించలేమని అన్నారు. జిల్లాలోని పి.హెచ్.సి, సబ్ సెంటర్, జనరల్ ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, ఎం.సి.హెచ్ లలో పని చేసే వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అనుమతి లేకుండా తీసుకున్న సెలవులకు జీతం కట్ చేయాలని అయినప్పటికీ పద్ధతి మార్చుకోకపోతే మెడికల్ కౌన్సిల్ కు రాయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఆప్తామాలజిస్ట్, డెంటిస్ట్, పిడియాట్రిషియన్, ఈ.ఎన్.టి, గైనిక్, దర్మటాలజీ విభాగాలలో వైద్యుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తూ ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి వైద్యులు ఎప్పుడు వస్తున్నారు, డ్యూటీ వదిలి ఎప్పుడు వెళ్తున్నారు, వంటి వివరాలు బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వారం రోజులలో ప్రతి ఆసుపత్రిలోని ఫార్మసి వద్ద అందుబాటులో ఉన్న మందుల వివరాలు ప్రదర్శించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.ఆసుపత్రులలో వైద్యుల రూమ్ వద్ద ఆ డాక్టర్ రౌండ్ లకు ఎప్పుడు వెళ్తారో టైమింగ్ రాసి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆసుపత్రి దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, దీనికి ఆరోగ్య మిత్ర సేవలు వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలో నియోజకవర్గాల వారీగా ఆసుపత్రిలో మౌళిక వసతుల కల్పన క్రింద మొత్తం 23 పనులు మంజూరు కాగా 2 పూర్తి చేశామని, 15 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 4 ఎస్.టి.పి. ల నిర్మాణం పనులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత షెడ్యూల్ లోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలోని జనరల్ ఆసుపత్రి, ఎం.సి.హెచ్. డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆసుపత్రిలో ఎన్ని టాయిలెట్స్ ఉన్నాయి, వాటి ఔట్ లెట్ ఎంత మొదలగు వివరాలు పరిశీలిస్తూ ఎఫ్.ఎస్.టి.పి. నిర్మాణం జరగాలని అన్నారు. ఎం.సి.హెచ్. టాయిలెట్ల రెనోవేషన్ పనులు పురోగతి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సబ్ సబ్ సెంటర్ ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులను డిఎంఎఫ్టీ నుంచి మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వెంటనే రెండు లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరుగుతుందని,అత్యవసరమైన పనులకు, అవసరమైన సామాగ్రి కొనుగోలుకు వినియోగించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. రాజేశ్వర్ రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. సుబ్బారావు, డిసిహెచ్ఎస్ సూపరింటెండెంట్ డా. కె. రాజశేఖర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సకల ఉద్యోగుల సమ్మేళనం వనసమారాధనను విజయవంతం చేయాల్సిందిగా







**%జీూజ% మహిళా విభాగం నేతలు పిలుపునిచ్చారు**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 30**

బుధవారం:%చీ+ూం% భవన్ లో ఏర్పాటుచేసిన విలెఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుల వన భోజనాలకు విరుద్ధంగా జరుగుతున్నా సకల ఉద్యోగుల సమ్మేళనం,వన సమారాధన కార్యక్రమం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం వత్తిడికి లోనియ్యే మహిళలకు వనశమారాధన వంటి కార్యక్రమాలు అటవిడుపుగా ఉంటాయని మహిళా సంఘాల నేతలు అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిగా ఖమ్మం లో జరుగుతున్న వనసమారాధన కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో సంతోషమన్నారు. మహిళలకోసం రూపొందించిన క్రీడా పోటీల్లో మహిళలు అన్ని విభాగాల్లో పోటీచేయాలని కోరారు. ఈలికార్యక్రమానికి శ్రీకారం చుట్టిన %జీూజ% నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ఆయా కార్యావర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ మహిళా ఉద్యోగి విధిగా పాల్గొని ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విధిగా పాల్గొనాలని కోరారు. విలేఖరుల సమావేశంలో జి ఉష శ్రీ, పి సుధారాణి, ఎస్ లలిత కుమారి, జి లలితమ్మ, కె పద్మజ, సి హెచ్ రోజా, స్వరూప, నాగమణి, షమ్మీ, శ్వేత, జి రమ, కె సుధా, ఎన్ విజయ, ఎస్ భవాని, పద్మ, పి చంద్రకళ, జి లావణ్య, టి భవాని, కేశవ లక్ష్మి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఏటా మూడు ఫ్రీ సిలిండర్లు

## ఆయిల్ కంపెనీలకు చెక్కు అందచేసిన చంద్రబాబు

**అమరావతి,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు ఆయిల్ కంపెనీలకు చెక్కును అందచేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.

# అనంత ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించాలి

## సిపిఐ నేత రామకృష్ణ డిమాండ్

**అనంతపురం,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**

అనంత ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించాలని, సిపిఐ నేత రామకృష్ణ డిమాండ్ చేశారు. కరువు జిల్లాకు నీరు అందించే హంద్రీనీవాపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అనంతను పట్టించుకోకుండా అశ్రద్ధ చేస్తున్నారని మండిపడ్డారు. అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో ప్రాజెక్టుల అంశంపై ఆయన మాట్లాడారు. నవంబర్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులకు ఒక్కొక్కదానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చే పోలవరం ఎత్తు కుదించడానికి కేంద్రం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్యాకేజీ డబ్బులు ఎగ్గొట్టడానికి కేంద్రం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. అలాగే పోలవరం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు అంశంపై విజయవాడలో సమావేశం కానున్నట్లు చెప్పారు.

# శాంతిభద్రతల సమస్య సృష్టించే యత్నం

## బిజెపి, బిఆర్ఎస్‌లపై కూనంనేని ఆగ్రహం

**హైదరాబాద్,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పరిస్థితులు గందరగోళంగా తయారు కావడానికి పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. శాంతి భద్రత సమస్యలు సృష్టించడానికి బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు కూనంనేని. కాంగ్రెస్ ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతోందని... ఎందుకు నెరవేర్చలేక పోతున్నామో ఆ పార్టీ ఆలోచించుకోవాలని అన్నారు. ఃహామీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని.. శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. హైడ్రా..పెద్దవాళ్ళ గుండెల్లో బాంబ్ కావాలని..పేదల గుండెల్లో కాదని అన్నారు.మూసీ పునర్జీవ పథకం విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేదని సీపీఐ భావిస్తుందని అన్నారు.

# చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

**అమరావతి,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**

తెలుగు ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, తెలుగింటి మహిళలకు గ్యాస్ పథకంతో దీపావళి వెలుగులు నింపామని అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా నిర్వహించుకొనే వెలుగుల పండుగ దీపావళి. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా.. సూపర్-6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాం. తెలుగింటి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అర్హులైన మహిళలు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది ఎంతో సంతోషించదగిన విషయం. వారి నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేలా స్ఫూర్తిని పొందుతున్నాం. ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగులు నింపాలని చంద్రబాబు ఆకాంక్షించారు.



# మూసీ సుందరీకరణతో పేదల ఇళ్ల కూల్చివేత

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**

మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమిషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలని షరతు విధించారు. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని అన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్ధాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిద్రండులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్-1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలని అన్నారు. తాను కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు ఎకరా భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు. ఏక్ పోలీసింగ్ కోసం పోలీసుల పోరు జరుపుతున్నారని.. రేవంత్ చెప్పిందే వారు అడుగుతున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండ వేయరని.. అక్కడికి ఎవరినీ వెళ్లనీయరంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ తప్పుడు విధానాలతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ పెరిగిపోతున్నా.. తెలంగాణలో మాత్రం ఎందుకు తగ్గుతోందని నిలదీశారు. హైడ్రా ఎఫెక్ట్‌తో రియల్ ఎస్టేట్ రంగం ధమాల్ ధమాల్ అయ్యిందన్నారు. రేవంత్ వైఫల్యాలను ఎండగడుతున్నందుకే తప్పుడు కేసులు పెట్టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులతో తనను.. కేటీఆర్‌ను ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. తమపైనే కాకుండా ప్రశ్నించే గొంతులపైనా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ పెట్టడం తుగ్లక్ చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి, దురాలోచనతోనే ఆర్‌ఆర్‌ఆర్‌కు రూ.35వేలకోట్ల ఖర్చు అని అంటున్నారని.. కేంద్రం ఫ్రీగా చేస్తున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయడం ఎందుకని నిలదీశారు. అలైన్‌మెంట్ మార్చాల్సిన అవసరం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం 11 నెలల్లోనే రూ.85వేలకోట్ల అప్పులు చేసిందన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమ పథకాల కోసం చేసిన అప్పు రూ.4,26,499కోట్లు మాత్రమేనన్నారు. పదినెలల కాంగ్రెస్ పాలనలోనే రూ.85వేలకోట్ల అప్పులు తీసుకున్నట్లుగా క్లియర్‌గా ఉందని.. బడ్జెటేతర రుణాల వివరాలను తమకు చెప్పలేదని కాగ్ తన నివేదికలో చెప్పిందని గుర్తు చేశారు. అప్పుల వివరాలు ఎందుకు చెప్పడం లేదని.. ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తీసుకున్న రుణాలను ఏం చేస్తున్నారని నిలదీశారు. రేవంత్‌కు ఫుట్‌బాల్ ఒక్కటే వచ్చని.. తనకు క్రికెట్ కూడా తెలుసునన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గోల్ కొట్టేది.. వికెట్ తీసేది తామేనన్నారు. రేవంత్ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరని.. ప్రశ్నించే గొంతుక కేటీఆర్‌పై పగబడుతున్నారన్నారు. ఫార్ములా రేసింగ్‌పై ఏసీబీ విచారణ చేయనివ్వాలని.. ఇంకా ఏయే కేసులు పెడతారో చూస్తామన్నారు.

# దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

**న్యూయార్క్,అక్టోబర్30(తెలంగాణ సమాజం):**

అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమేఉండడంతో పోటాపోటీ ప్రచారం సాగుతోంది. అటు డొనాల్డ్ ట్రంప్ , ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీయుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటారు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగుతుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీయులు ఓటర్లుగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరిపాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీయులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరులుగా మారి నేరుగా పరిపాలన చేయడానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరింత ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలిశాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశాయి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫ్రైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసుకున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీలకంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు. కేవలం 29శాతం మాత్రమే రిపబ్లికన్ పార్టీకి మద్దతు పలుకుతున్నారు. అందుకే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఎక్కువగా భారతీయ మూలాలున్న వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే పుట్టి అక్కడే పెరిగిన వారికి పౌరసత్వం లభిస్తుంది. వారి తల్లిదండ్రులు ఏ దేశానికి చెందిన వారు అయినా అమెరికాలో పుడితే పౌరసత్వం తీసుకోవచ్చు. ఆటోమేటిక్‌గా నిబంధనల ప్రకారం వయసు రాగానే ఓటు హక్కు వస్తుంది. అలాగే గ్రీన్ కార్డు పొందిన వారికి కూడా ఓటు ఉంటుంది. ఇలా వేరేదేశాల్లో పుట్టి అమెరికాలో సెటిల్ అయిన వారికి పౌరసత్వం పొందిన వారికి అధ్యక్ష స్థానానికి పోటీ చేసే అవకాశం ఉండదు. కానీ రాష్ట్రాల్లో గవర్నర్ పోస్టుల వరకూ పోటీ చేయవచ్చు. మంత్రులుగా బాధ్యతలు తీసుకోవచ్చు. భారతీయులు ఈ అవకాశంతో కింది స్థాయి నుంచి ఎన్నికల్లో పోటీ చేసి పైకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధానాలు భారతీయుల్ని కొంత వరకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. అయితే గతంలో ఆయన అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదని ఈ సారి కూడా ఎదురు కావని చెప్పి రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. ఈ ఇద్దరిలో ఇండియన్స్ ఎవరి వైపు నిలబడతారన్నది ఎన్నికల ఫలితాల్లో తేలుతుంది.

## ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణపై సమీక్షించిన

# జిల్లా కలెక్టర్‌ముజమ్మిలఖాన్

లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలి. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తరించాలి

ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట విస్తరించాలి

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై సమీక్షించిన జిల్లా కలెక్టర

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 30**



సమాజ జిల్లాలో లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రత్యామ్నాయ పంట సాగులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో విస్తృతం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలు రైతులకు పూర్తిగా వివరించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆహార ధాన్యాలలో స్వయం వృద్ధి సాధించేందుకు వ్యవసాయాన్ని ప్రోత్సహించామని, హరిత విప్లవం ద్వారా ఎకరానికి పండే పంట దిగుబడి 3 రెట్లు పెరిగి ఆహార స్వావలంబన సాధించామని అన్నారు. మన దేశ జనాభా లో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడినప్పటికి జిడిపి లో వ్యవసాయ వాటా కేవలం 16 శాతం మాత్రమే ఉందని అన్నారు. వ్యవసాయం ద్వారా అధిక లాభాలు రైతులకు వచ్చేలా చేసేందుకు మన ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయాన్ని లాభ సాటిగా చేయడం ద్వారా సమాజంలో అంతరాలను తగ్గించవచ్చని, గ్రామీణ ప్రాంతాలలో మనం విప్లవం సాధించేందుకు మన దగ్గర ఉన్న జ్ఞానాన్ని క్షేత్ర స్థాయికి తీసుకొని వెళ్ళాలని అన్నారు. వరి పంట సాగు విస్తీర్ణం తగ్గించాలని, దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్ పంటకు కూలీల అవసరం లేదని, పురుగుల మందు బాధ ఉండదని, కోతుల, జంతువుల బెడద ఉండదని, అధిక లాభాలు ఉంటాయని అన్నారు. రాబోయే నెల రోజులలో జిల్లాలోని ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఇద్దరు రైతులచే కొత్తగా ఆయిల్ ఫామ్ పంట వేసేలా వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం పెద్ద రైతులను, నీటి సరఫరా అందుబాటులో ఉన్న పొలాలను గుర్తించాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో నెల రోజులలో 10 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ పూర్తి కావాలని, గుర్తించిన రైతుల నుంచి మొక్కలకు డ్రిప్ ఇరిగేషన్ డీడీలు సేకరించి పొలాల్లో డ్రిప్ సౌకర్యం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగు చేస్తూ లాభాలు పొందిన రైతులను గుర్తించి వారి సక్సెస్ స్టోరీలను రైతులకు వివరించాలని, క్షేత్రస్థాయిలో రైతులను పర్యటనకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంట ద్వారా రైతులకు ఆదాయం వస్తుందని, ప్రభుత్వం సబ్సిడీ సైతం అందిస్తుందని అన్నారు. రైతులకు వరి పంట ద్వారా ఎంత ఆదాయం లభిస్తుంది, ఆయిల్ పంప్ సాగు చేస్తే మూడు సంవత్సరాల తర్వాత నెలకు ఎంత లాభం వస్తుందో స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలని, వరి పంట సాగు చేయడంలో ఉన్న కూలీల ఇబ్బంది, కోతులు, వరదల వల్ల వచ్చే నష్టాలు ఆయిల్ పామ్ పంట సాగులో ఉండవని రైతులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, కరువు కవల పిల్లలు

నైరుతి పవనాలు అనుకూలించినా

రాయలసీమలో కరువు ఛాయలు


ఐదు జిల్లాలు, 54 మండలాల్లో

కోరలు చాస్తున్న కరువు

చంద్రబాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా

**అమరావతి, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

చంద్రబాబు, కరువు కవల పిల్లలు అని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చంద్రబాబును ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిన నేపథ్యంలో చంద్రబాబుపై తీవ్ర ఆరోపణలు చేశారు. చంద్రబాబు వస్తే కరువు వస్తుందని అన్నారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలు అనేది నానుడి అని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది నైరుతి అనుకూలించినా రాయలసీమలో కరువు నీడలు వెంటాడుతున్నాయని విజయసాయిరెడ్డితెలిపారు. ఐదు జిల్లాలలో 54 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఈ ఏడాది కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి ఉందని అన్నారు. వైసీపీ హయాంలో రైతులపై పైసా భారం పడకుండా ఐదేళ్లపాటు ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని పక్కన పెట్టి రైతుల ఉసురు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ 2024కి సంబంధించి ఏపీ ప్రభుత్వం కరువు మండలాల జాబితాను మంగళవారం ప్రకటించింది. ఐదు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 మండలాలు కరువు ప్రభావితానికి గురయ్యాయని తెలిపింది. ఈ మేరకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కర్నూలు, అనంతపురం శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉన్న ఈ 54 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదు కావడంతో ఈ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఏపీ ప్రభుత్వం ఆ జీవోలో తెలిపింది. వీటిలోని 27 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం ఉంటే.. మరో 27 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కలెక్టర్లు ఆయా జిల్లా గెజిట్‌లలో కరువు మండలాలను నోటిఫై చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక



ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

# కరువు మండలాలివే..

జాబితాను ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

ఖరీఫ్ సీజన్ 2024కి సంబంధించి ఐదు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 మండలాలు కరువు ప్రభావితానికి గురయ్యాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కర్నూలు, అనంతపురం శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉన్న ఈ 54 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదు కావడంతో ఈ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఏపీ ప్రభుత్వం ఆ జీవోలో తెలిపింది. వీటిలోని 27 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం ఉంటే.. మరో 27 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కలెక్టర్లు ఆయా జిల్లా గెజిట్‌లలో కరువు మండలాలను నోటిఫై చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లాలోని నార్పల.. అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాలోని తాడిమర్రి, ముదిగుబ్బ, తలుపుల.. అన్నమయ్య జిల్లాలోని గాలివీడు, చిన్నమండెం, సంబెపల్లె, టి.సుండుపల్లె, రాయచోటి, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, వీరబల్లె, తంబళ్లపల్లె, గుర్రంకొండ, కలపడ, పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కురుబలకోట, పెద్దతిప్ప సముద్రం, బి.కొత్తకోట, మదనపల్లె, నిమ్మనపల్లె.. చిత్తూరు జిల్లాలోని పెనుమూరు, యాదమర్రి, గుడిపాల మండలాలను తీవ్ర కరువు మండలాలుగా నోటిఫై చేశారు. కర్నూలు జిల్లాలోని కౌతాలం, పెద్దకడుబూరు.. అనంతపురం జిల్లాలోని విడపనకల్, యాడికి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు.. శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానిపల్లి, ధర్మవరం, నంబుల పులకుంట, గాండ్లపెంట, బుక్కపట్నం, రామగిరి, పరిగి.. చిత్తూరు జిల్లాలోని శ్రీరంగరాజపురం, చిత్తూరు, శాంతిపురం, రొంపిచర్ల, పూతలపట్టు, సోమల, పుంగనూరు, పలమనేరు, బైరెడ్డిపల్లె, వెంకటగిరికోట, గుడుపల్లె, కుప్పం, రామకుప్పం మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు.

# అసలు బాధితుడు జగనే

విజయమ్మ బహిరంగ లేఖపై వైసీపీ అసహనం

ఆనాడు జగన్‌ను ఇబ్బంది పెట్టిన కాంగ్రెస్‌ను

సపోర్టు చేయడం తప్పుకాదా అని నిలదీత..?

చంద్రబాబు మేలు జరుగుతుందని తెలిసినా

అప్పుడు ఎందుకు మౌనం..

**అమరావతి, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

ఇటీవల వైఎస్‌ఆర్ ఆస్తుల విషయంలో మాజీ సీఎం జగన్ ఆమె సోదరి షర్మిల ఆస్తుల విషయంలో కొన్ని రోజులుగా వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో వైఎస్‌ఆర్ భార్య విజయమ్మ దీనిపై స్పందించి బహిరంగ లేఖ రాయడం తెలిసిందే. అయితే ఆమె స్పందనపై వైసీపీ మాత్రం పెదవి విరుస్తుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉండగా ఆస్తులు పంచలేదని.. ఇప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులే అని వైఎస్ విజయమ్మ చెప్పడాన్ని తప్పుబట్టింది. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) ద్వారా సుదీర్ఘ లేఖను విడుదల చేసింది. దివంగత మహానేత వైఎస్‌ఆర్ భార్యగా, వైసీపీ అధ్యక్షురాలు వైఎస్ జగన్ తల్లిగా విజయమ్మను అమితంగా గౌరవిస్తామని ఆ లేఖలో తెలిపింది. బహిరంగ లేఖ నేపథ్యంలో కొన్ని అంశాలను ఆమె ముందుకు, ప్రజల ముందుకు తీసుకొస్తున్నామని పేర్కొంది. విజయమ్మ రాసిన లేఖలో జగన్‌ను లీగల్‌గా ఇబ్బంది పెట్టేందుకు, తద్వారా బెయిల్ రద్దుకు జరిగిన కుట్ర వ్యవహారాన్ని కనీసం ప్రస్తావించకపోవడం ప్రజలను పక్కదోవపట్టించడమే అని వైసీపీ తెలిపింది. సరస్వతీ కంపెనీ విషయంలో ఈడీ అటాచ్‌మెంట్ ఉన్నప్పటికీ, తెలంగాణ హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు ఉన్నప్పటికీ, యాజమాన్య బదిలీ జరిగేలా క్రయవిక్రయాలు చేయకూడదని, అందుకే అటాచ్‌మెంట్‌లో ఉందనే విషయం అందరికీ తెలిసినప్పటికీ, సరస్వతీ విషయంలో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయవద్దని సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిలు సహా న్యాయ సలహాలు ఉన్నప్పటికీ, తప్పు అని తెలిసినప్పటికీ మోసపూరితంగా, కుట్రపూరితంగా షేర్లు బదిలీ చేసిన మాట వాస్తవమే కదా? అని ప్రశ్నించింది. షర్మిల భావోద్వేగాలకు, ఒత్తిళ్లకు గురై జగన్‌కు న్యాయపరంగా, చట్టపరంగా చిక్కులు తెచ్చే ఈ పనికి, తెలిసి కూడా విజయమ్మ ఆమోదించి సంతకం పెట్టడం నిజమే కదా అని నిలదీసింది. విజయమ్మ లేఖలో ఆ అంశాన్ని పూర్తిగా విస్మరించడం ప్రజలను, వైసీపీ అభిమానులను పక్కదోవపట్టించడమే కదా అని చెప్పింది. 2 0 2 4 ఎన్నికల్లో జగన్ ఒక్కరే ఒకవైపున ఉంటే, అటువైపు చంద్రబాబు నేతృత్వంలో రాజకీయ ప్రత్యర్థులు జట్టుకడితే, మరికొన్ని గంటల్లో ఎన్నికల ప్రచారం ముగుస్తుందనగా, దివంగత మహానేత వైఎస్‌ఆర్‌ను ఎఫ్ఐఆర్ లో పెట్టిన, తన కుమారుడ్ని అన్యాయంగా 16నెలలు జైల్లోపెట్టిన కాంగ్రెస్‌కు ఓటు వేయండంటూ, వైసీపీని ఇబ్బందిపడుతూ వీడియో విడుదలచేసి విజయమ్మ షర్మిలగారివైపు ఉన్నారనే విషయాన్ని చాలా స్పష్టంగాచెప్పారు. దివంగత మహానేత, వైఎస్సార్ రాజకీయ ప్రత్యర్థులకు, వైఎస్సార్ కుటుంబంపై నిరంతరం కుట్రలు పన్నే చంద్రబాబుకు రాజకీయంగా మేలుచేసే ఇలా వ్యవహరించడం ధర్మమేనా? రాజకీయాలు పక్కనపెడితే ఒక తల్లిగా ఆరోజు విజయమ్మగారు మద్దతు సంగతి దేవుడెరుగు, కనీసం తటస్థవైఖరిని మరిచిపోయి, పక్షపాతం వహించిన వైనంచూసి వైఎస్సార్ అభిమానులు తీవ్రంగా కలతచెందారు, బాధపడ్డారు. ఇప్పుడు షర్మిలగారి భావోద్వేగాలు, ఒత్తిళ్ల ప్రభావంతో, సరస్వతీ కంపెనీ వ్యవహారంలో న్యాయపరంగా ఇబ్బందులు వచ్చి, స్వయంగా ఆమె కుమారుడి బెయిల్ రద్దు కుట్రకు దారితీస్తుందని తెలిసి కూడా మోసపూరితంగా, షేర్ల సర్టిఫికెట్లు పోయాయని చెప్పి, ఒరిజనల్ షేర్ సర్టిఫికెట్ లేకుండా, జగన్ గారి సంతకాలు లేకుండా, ఎవ్వరికీ తెలియకుండా షేర్లను బదిలీచేసి, షర్మిలతోనే విజయమ్మ ఉన్నారని మరోసారి స్పష్టంగా చెప్పారు.

# కలకలం రేపుతున్న బాంబుల బెదిరింపు

నగరంలోని హోటళ్లకు మరోసారి బెదిరింపు

కాల్స్ డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు

**తిరుపతి, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

ఆధ్యాత్మిక నగరి తిరుపతిలో వరుస బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. స్థానికులతోపాటు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఆందోళనకు గుర్తిచేస్తున్నాయి. నగరంలోని హోటళ్లకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. గ్యాస్, వాటర్ పైపులైన్లు, మురుగునీటి పైపుల్లో పేలుడు పదార్థాలు ఉంచామంటూ ఎనిమిది హోటళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తాజ్, బ్లిస్, మినర్వా, చక్రి, పాయ్ వైస్రాయ్, రీనెస్ట్, గోల్డెన్ దులీప్ హోటళ్లలో పోలీసులు.. డాగ్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు చేశారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఐఎస్ఐ పేరుతో మంగళవారం రాత్రి 9.30 గంటలకు ప్రారంభమైన ఈ మెయిల్స్.. అర్ధరాత్రి వరకు కొనసాగాయి. కాగా, తమిళనాడులో ఐఎస్ఐ ఉగ్రవాది జాఫర్ సాదిక్?కు జైలు శిక్ష పడటంతో ఐఎస్ఐ ఉగ్రవాదుల పేరిట ఈ బెదిరింపులు వస్తున్నాయి. తమిళనాడుతో పాటు తిరుపతిలోని హోటళ్లకు బాంబు మెయిల్స్ రావటం సమస్యగా మారింది. కంగారు పడాల్సిన అవసరం లేదని బెదిరింపు మెయిల్స్ ఎక్కడి నుంచి పంపుతున్నారనే విషయమై దర్యాప్తు జరుగుతోందని మొత్తం ఆరు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# వైసీపీ పాలనలో ఎన్ని డబ్బులు పెట్టిన ఇసుక దొరకలేదు

## ఉచిత ఇసుక కార్యక్రమంపై జన ఆనందం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు,అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

వైసీపీ పాలనలో ఇసుక ధరలు ఆకాశాన్నంటాయని, ఎన్ని డబ్బులు పెట్టిన దొరకని పరిస్థితులు నెలకొన్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రూరల్ టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన ‘ఉచిత ఇసుకపై జన ఆనందం’ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఉచిత ఇసుక విధానంపై భవన నిర్మాణ కార్మికులు, బిల్డర్లు, నిర్మాణదారులు, ట్రాక్టర్ల యజమానులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ట్రక్కు ఇసుక ధర రూ.5 వేలు నుంచి రూ.6 వేలు ఉండేదని.. అయినా ఇసుక దొరికేది కాదన్నారు. ఇప్పుడు అదే ఇసుక రూ.1000 వస్తోందన్నారు. వైసీపీ హయాంలో సీఎం జగనే ఇసుక వ్యాపారం చేశారని, ఎమ్మెల్యేలకు ప్రశ్నించే అవకాశం ఉండేది కాదని, ఏజెంట్లుని పెట్టుకుని ఇసుక వ్యాపారం నడిపించారని ఆరోపించారు.వైసీపీ హయాంలో ఇసుక ట్రాక్టర్లకు లోడ్ చేసేవాళ్ళు కాదని, టిప్పర్లు లోడ్ చేసేవాళ్ళని ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. ఎందుకంటే ట్రాక్టర్లు పేదోళ్ళవి.. టిప్పర్లు ముఖ్యమంత్రివి.. ఇసుక టిప్పర్లు టచ్ చేస్తే సీఎం కార్యాలయం నుంచి కాల్ చేసే వాళ్లని.. ఎస్పీలు, కలెక్టర్లు ఏజంట్లుగా పని చేశారని అన్నారు. 11 సీట్లు ఇచ్చి జనం ఛీ కొట్టి తిరస్కరించారని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి వైసీపీ నేతలు సహకరించాలని సూచించారు. ఇసుక విషయంలో వైసీపీ మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. జగన్ పాలనలో ఇసుక విషయంపై ఎమ్మెల్యే, ఎంపీలకు మాట్లాడే హక్కు కూడా ఉండేది కాదన్నారు. జగన్ రాష్ట్రాన్ని దివాలా తీయిస్తే, చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. ఇసుక కోళ్లగొట్టి జగన్ ప్రజల నెత్తిన భారం పెట్టారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తున్నారని.. ‘ఇసుక అధిక ధరల అంతం.. చంద్రబాబు పంతం’ అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 9 నుంచి యూరప్‌లో శ్రీనివాస కల్యాణోత్సవాలు

**తిరుమల, అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

టీటీడీ ఆధ్వర్యంలో నవంబరు, డిసెంబరు నెలల్లో యూకే, ఐర్లాండ్, యూరప్?ల్లో ఎనిమిది దేశాల్లోని 13 నగరాల్లో శ్రీనివాస కల్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సూర్య ప్రకాష్ వెలగా, కృష్ణ జవాజీ,లు మంగళవారం టీటీడీ ఈవో శ్యామలరావును తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. టీటీడీ సహకారంతో స్థానిక స్వచ్ఛంద, సాంస్కృతిక సంస్థలతో కలిసి నవంబరు 9 నుంచి డిసెంబరు 21 వరకు ఏపీ ఎన్ఆర్‌టీ శ్రీనివాస కల్యాణం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఈవోకు తెలిపారు. ఈ తిరు కల్యాణ కార్యక్రమాల్లో టీటీడీ వేదపండితులు వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించనున్నారు. నవంబరు9న బెల్ఫాస్ట్(ఐర్లాండ్), 10న డబ్లిన్(ఐర్లాండ్), యూకేలో 16న బేసింగ్‌స్టోక్(యూకే), 17న ఐండోహోవెన్(నెదర్లాండ్స్), 23న హాంబర్గ్(జర్మనీ), 24న పారిస(ఫ్రాన్స్), 30న వార్సా(పోలాండ్), డిసెంబరు1న స్టాక్‌హోం(స్వీడన్), 7న మిల్టన్‌కీన్స్(యూకే), 8న గ్లౌసెస్టర్(యూకే), 14న ఫ్రాంక్‌ఫర్ట్(జర్మనీ), 15న బెర్లిన్(జర్మనీ), 21న జ్యూరిచ్(స్విట్జర్లాండ్)లో కల్యాణం నిర్వహించనున్నారు.

# ఢిల్లీలో ఏపీ భవన్ నిర్మాణానికి ప్రణాళికలు

## టెండర్లను పిలిచిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,అక్టోబర్ 30 (తెలంగాణ సమాజం) :**

ఢిల్లీలో ఏపీ నూతన భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. ‘రీ డెవలప్మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్’ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డిజైన్లకు టెండర్లు పిలిచింది. రాష్ట్ర విభజన తర్వాత ఢిల్లీలో ఏపీ భవన్ విభజన జరిగింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోం శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను కలిపి రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో ఏపీ ప్రభుత్వం డిజైన్ల ప్రక్రియ మొదలు పెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్.. మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఏపీ భవన్ నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ డిజైన్లు కోరింది. బుధవారం సాయంత్రం లోపు ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ ‘ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్’ ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబర్ 28 లోపు తమ ప్రతిపాదనలు సమర్పించాలని రహదారులు, భవనాల శాఖ విజయవాడ సర్కిల్ ఎస్ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. కాగా ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింధియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాలకు 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో తెలంగాణ వాటాగా 8.245 ఎకరాలు, ఏపీ వాటాగా11.536 ఎకరాలు కేటాయిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు శబరి బ్లాక్‌లో 3.00 ఎకరాలు, పటౌడి హౌస్‌లో 5.245 ఎకరాలు కేటాయించారు. అలాగే ఏపీకి 5.781 ఎకరాల్లో ఉన్న గోదావరి బ్లాక్, స్వర్ణముఖి బ్లాక్‌ను కేటాయిస్తూ నిర్ణయించారు. అలాగే ఏపీకి నర్సింగ్ హాస్టల్‌లో 3. 359 ఎకరాలు, పటౌడి హౌస్‌లో 2.396 ఎకరాలు కేటాయిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. ఢిల్లీలో తెలుగువారికి చిరునామాగా నిలిచే ఏపీ భవన్ ఆస్తుల పంపకం ఎట్టకేలకు పూర్తి అయింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత ఆస్తుల పంపకం కొలిక్కి రాకపోవడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. తాజాగా ఏపీ భవన్ విభజనపై కేంద్రహోంశాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన సమయంలోనే ఉమ్మడి ఆస్తులను ఏపీ, తెలంగాణకు 52:48 నిష్పత్తిలో పంచారు.

# తెలంగాణరాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసినఎంపీ వద్దిరాజు

**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో అక్టోబర్ 30**



దీపావళి పర్వదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారుచెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారుఈ పండుగ సందర్భంగా పూజలు,నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని,మిఠాయిలు, బహుమతులు పంచుకుంటారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారుటపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు ప్రజలను కోరారుప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు జరుగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు

## హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్థార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.





## కెన్యాలో ప్రిపరేషన్ వర్క్‌లో రాజమౌళి

ప్రముఖ దర్శకుడు రాజమౌళి ప్రస్తుతం కెన్యాలో ఉన్నారు. ఇందులోభాగంగా మంగళవారం అంబోసెలి నేషనల్ పార్క్‌లో తీసిన ఓ ఫొటోని షేర్ చేసిన ఆయన తాజాగా ఇన్‌స్టా వేదికగా మరో పోస్ట్ పెట్టారు. అడవికి రారాజుగా పిలిచే సింహం ఫొటోని షేర్ చేశారు. 'క్రిస్ ఫాలోస్ తీసిన సెరెంగేటి (టాంజానియాలోని ఒక ప్రాంతం) రాజు ఫొటో ఇది. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. తన తదుపరి సినిమా లొకేషన్స్ సెర్చ్‌లో భాగంగానే జక్కన్న అక్కడికి వెళ్లారని పలువురు భావిస్తున్నారు. దీంతో ఎంబి 29పై సినీప్రియుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. 'బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం పక్కా', 'షూటింగ్ అప్‌డేట్‌లు కూడా ఇవ్వగలరు', 'మేము కూడా మీతోనే వచ్చేస్తాం సర్' అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక మూవీ విషయానికి వస్తే.. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. విజయేంద్రప్రసాద్ కథ అందించారు. భారీ బడ్జెట్‌తో యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధం కానుంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జనవరి నుంచి ఈ సినిమా షూట్ మొదలుకానుందని ఇప్పటికే చిత్ర రచయిత ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం లొకేషన్స్ వేటలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కెన్యాలో పర్యటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది.

# నయనతారపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ


**అగ్ర కథానాయిక నయనతార జీవితంపై డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైంది.**

ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. ఇప్పటికే విడుదలైన ప్రోమో సినీప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనేపథ్యంలో తాజాగా ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పలు విశేషాలను ఓటీటీ సంస్థ ప్రకటించింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు నయనతార. కాలేజీ రోజుల్లో ఆమె పార్ట్‌టైమ్ మోడల్‌గా వర్క్ చేశారు. ఓ సందర్భంలో ఆమెను చూసిన దర్శకుడు సత్యన్ అంతికాడ్.. 'మనస్సిక్కరే'లో నటిగా అవకాశం ఇచ్చారు. తొలుత దానిని తిరస్కరించిన ఆమె చివరకు ఓకే చెప్పారు. 2003లో పరిశ్రమలోకి వచ్చిన నయన్.. మలయాళం, తమిళం, తెలుగులో వరుస చిత్రాల్లో యాక్ట్ చేశారు. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కెరీర్ పరంగా ఎన్నో అవమానాలు, ఎత్తుపల్లాలు చూశారు. 'నేను రౌడినే' సమయంలో దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరి మధ్య ప్రేమ మొదలైంది. కొన్నేళ్లపాటు ప్రేమించుకున్న నయన్ - విఘ్నేశ్ పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నయనతార చిన్నప్పటినుంచి పెళ్లివరకూ సాగే ప్రయాణాన్ని ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. పెళ్లి వేడుక డిజిటల్ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.25 కోట్లు చెల్లించినట్లు సమాచారం. రెండేళ్ల క్రితం దీని ప్రోమో విడుదల చేశారు. నయన గొప్ప నటి మాత్రమే కాదని.. మంచి మనసున్న వ్యక్తి అందులో విఘ్నేశ్ తెలిపారు.



## లక్కీ భాస్కర్ ఓ మంచి సందేశాత్మక చిత్రం

**నిర్మాత నాగవంశీ వెల్లడి**




దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీ భాస్కర్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మించారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాగవంశీ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. కొన్ని సినిమాలు తెరకెక్కించిన తర్వాత ఆనందకరమైన ఫీలింగ్ వస్తుంది. అలాంటి ఓ సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత బాగా తీశామనే ఫీలింగ్ వచ్చింది. అందుకే దీనిపై గట్టి నమ్మకంతో ఉన్నాం. ఈరోజు ప్రీమియర్ వేస్తున్నాం. దర్శకుడు వెంకీ అట్లూరితో మాకు మంచి అనుబంధం ఉంది. ఒక దర్శకుడితో రిలేషన్ సెట్ అయితే హిట్లు, ఎ÷-లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తాం కదా. అదేవిధంగా వెంకీతో నాకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. హిట్ లేదా ఎ÷-లాప్ ఏదైనా మా జర్నీ అలాగే కంటిన్యూ అవుతుంది. థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉండే లోపాలు వాడుకొని హీరో ఎదిగే క్రమాన్ని దీనిలో చూపించాం. 1980-90లో ముంబయి ఎలా ఉంది? అప్పటి రోజుల్లో బ్యాంక్స్ ఎలా వర్క్ చేశాయి? స్టాక్ మార్కెట్ ఎలా ఉంది? ఇలాంటి విషయాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. సినిమా మొదలైన 15 నిమిషాల్లోనే ప్రేక్షకులు భాస్కర్‌తో కనెక్ట్ అవుతారు. అతడు గెలవాలని కోరుకుంటారు. ఆ విషయంలో నేను గ్యారెంటీ ఇవ్వగలను. డబ్బు సంపాదించాలనిపించినప్పుడు మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు అనేది ఈ సినిమా. కంటెంట్‌ను బాగా నమ్మాం. విభిన్నమైన కంటెంట్‌కు కమర్షియల్ హంగులు జోడించాం. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా చూడలేదు. ప్రేక్షకులకు ఎక్కడా బోర్ కొట్టదు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఒక ఫీల్‌తో వస్తారని నాగవంశీ చెప్పారు. థియేటర్ల సమస్య గురించి మాట్లాడుతూ.. ఈ పండుగకు చాలా సినిమాలు విడుదలవుతున్నాయి. దానివల్ల మల్టీప్లెక్సులు దొరకడం కష్టంగా ఉంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉంది. పరిస్థితులకు అనుగుణంగా సెట్ చేసుకొని ముందుకుసాగాలని అన్నారు. కిరణ్ అబ్బవరం 'క', 'అమరన్' కూడా విజయం అందుకోవాలని కోరుకున్నారు. తమ బ్యానర్‌లో బాలకృష్ణ హీరోగా చేయనున్న సినిమా అప్‌డేట్ గురించి మాట్లాడారు. దీపావళికి అప్‌డేట్ ఇద్దామనుకున్నాం. కాకపోతే సీజీ వర్క్ వల్ల కాస్త లేటు అవుతుంది. పండక్కి అప్‌డేట్ ఇవ్వలేకపోతున్నాం అని నాగవంశీ తెలిపారు.

